కేసులను పారదర్శకంగా విచారించాలి

● పాలమూరు ఎస్పీ జానకి

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 18: కేసుల విచారణలో పారదర్శకత అత్యంత ప్రధానమని మహబూ బ్‌నగర్ ఎస్పీ డి.జానకి సూచించారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో కోర్టు డ్యూటీ, లైజన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డారు. కేసుల విచారణలో వేగవంతం, న్యాయ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసు కోవాల్సిన చర్యలపై చర్చించారు. కోర్టు సంబం ధిత రికార్డుల నిర్వహణ, సమన్లు, వారెంట్లు అమలు చేయడం, కేసులపై సమా యానికి నివేదికలు సమర్పించడం వంటి అంశాలపై అధికారులు దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లా పోలీసుల పనితీరును మెరుగపర్చడానికి అవసరమైన మార్గదర్శకాలు, సల హాలు అందించారు. సమా వేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

లైజనింగ్ అధికారులతో మాట్లాడుతున్న పాలమూరు ఎస్పీ జానకి

ఆటోడ్రైవర్ల శిక్షణలో మాట్లాడుతున్న నారాయణపేట ఎస్పీ యోగేశ్ గౌతమ్

డ్రైవర్లతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

● నారాయణపేట ఎస్పీ యోగేశ్‌గౌతమ్

మక్తల్, జనవరి 18 : ద్విచక్ర వాహనదారులతోపాటు, ఆటోకార్ డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత డ్రైవర్లపైనే ఉందని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. జాతీయరోడ్డు భద్రతా మహోత్సవాల్లో భాగంగా శనివారం మక్తల్ మున్సిపల్‌లోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో ఆటో, క్యాబ్, డ్రైవర్లకు, వాహనదారులకు, రోడ్డు భద్రతా నిబంధనలపై ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. అంతకుముందు రోడ్డు భద్రతా వారోత్సవాల పోస్టర్‌ను ఆర్డీవో రాంచందర్, డీటీవో మేఘాగాం ధీతో కలిసి ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ ధ్యేయంగా ప్రతినెలా కలెక్టర్ సార థ్యంలో అన్నిశాఖల సమన్వయంతో సమీక్షలు నిర్వ హిస్తున్నామని సూచించారు. ప్రతిశాఖ నుంచి రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఆ స్పాట్‌బ్లాక్ స్పాట్‌గా గుర్తించి అక్కడ సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డు మరమ్మతులు, స్పీడ్ బ్రేకర్లు, డంబుల్స్‌ట్రిప్స్, మలు పు దగ్గర కంప చె్ల తొలగింపు తదితర చర్యలు చేపడుతున్నామని సూచించారు. ఇన్ని చర్యలు చేపడుతున్నప్పటికీ రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. దానికి కారణం డ్రైవింగ్ చేసే సమయంలో ట్రాఫిక్‌రూల్స్ పాటించకపోవడం వల్లనే రోడ్డు ప్రమాదాలు తరచుగా చోటు చేసు కుటున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో నేషనల్ హైవేలు 167, 150 రెండో హైవేలు 81 కిలోమీటర్లు ఉండగా, స్టేట్‌హైవే 38 కిలోమీటర్లు ఉన్నాయని పేర్కొన్నారు. గత సంవత్సరం 2024లో రోడ్డు ప్రమాదాల వల్ల 16 మంది ప్రాణాలు కోల్పోవల్సి వచ్చిందన్నారు. డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి సార థ్యంలో మెడికల్ డిపార్ట్ మెంట్ డ్రైవర్లకు కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వ హిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐలు చంద్రశేఖర్, శివశంకర్, రాజేందర్‌రెడ్డి, దశరునాయక్, ఎస్సైలు భాగ్యలక్ష్మిరెడ్డి, అశోక్‌బాబు, నవీద్, కృష్ణంరాజు, వెంక ట్రేశ్వర్లు, కురుమయ్య, రాముడు, రాజు, రాము, రమేశ్, ట్రాన్స్‌పోర్ట్ అధికారులు ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

భగవంతుడి సేవలో తరించాలి

● పాలమూరు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు, జనవరి 18: భగవంతుడి సేవలో తరించాలని నూతనంగా ఎంపికైన మన్యంకొండ దేవస్థానం పాలకమండలి సభ్యులతో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రూరల్ మండలంలోని మన్యంకొండ లక్ష్మీవేంక ట్రేశ్వరస్వామి ఆలయ నూతన పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅ తిథిగా హాజరై మాట్లాడారు. భగవం తుని సేవ లభించడం పూర్వజన్మ సుకృతమని, భగవంతుని చేరువగా చేరి సేవ చేసుకునే అవకాశం చాలా అరుదుగా లభిస్తుందన్నారు. ఆలయాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకుందామని, ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్నిరకాల వసతులు కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఆలయ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అంద జే్ారు. అలాగే జిల్లా కేంద్రంలోని టీడీగుట్ట రామాంజనేయస్వామి ఆలయంలో రూ.10ల క్షలతో నిర్మించనున్న షెడ్, స్టేర్‌కేస్‌కు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సిం హారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మన్యంకొండ ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్త మధుసూదన్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పాలమూరుకు రూ.250కోట్లు కావాలి

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, జనవరి 18: పాలమూరు అభివృద్ధికి రూ.250కోట్లు కావాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివా స్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌ డ్‌తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహబూ బ్‌నగర్ అభివృద్ధికి అవసర మైన నిధులు కావాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరిట్లు పేర్కొన్నారు. 21వ వార్డు బీకేరెడ్డికాలనీలో రూ.88.90ల క్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, వీరన్న పేట 14వ వార్డులోని అభయాంజ నేయస్వామి ఆలయం ఆవరణలో రూ.3.50లక్షలతో నిర్మించిన షెడ్డును ప్రారంభించారు. 11వ వార్డు న్యూ బాలాజీనగర్‌లో రూ.88.90లక్షలతో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ, కోయిలకొండ ఎక్స్ రోడ్డు 15వ వార్డులో రూ.13ల క్షలతో సైడ్‌డ్రైనేజీ, 7వవార్డు పద్మావతికాలనీలో రూ.115.60 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అనిత మధుసూదన్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరా జ్ఞాద్రి, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, డీఈ నర్సింహా, ఏఈ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

‘ఇందిరమ్మ’ సర్వేను సక్రమంగా నిర్వహించాలి

● అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

భూత్పూర్, జనవరి 18: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల కోసం నిర్వ హిస్తున్న సర్వేలో ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లకు సంబం ధించి సర్వేను సక్రమంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ సూచించారు. శనివారం ఆయన మండలంలోని పాతమొల్గరలో చేపడుతున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజమైన లబ్ధిదారుడు నష్టపోకుండా సర్వే చేయాలని అధికారులకు సూచించారు. సర్వేలో తాసీల్దార్ రెహమాన్, ఎంపీడీవో ప్రభాకరాచారి, ఎంపీవో శ్రీదేవి, ఏవో మురళీధర్, ఏఈవో స్వామి, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

సర్వేను పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్ గరిమనరుల

సర్వేలో అర్హులు, అనర్హులను గుర్తించాలి

మాగనూరు, జనవరి 18 : సంక్షేమ పథకాల్లో అర్హులను, అనర్హులను గుర్తించాలని పేట ట్రైనీ కలెక్టర్ గరిమనరుల అన్నారు. శనివారం మండలంలోని తాళం పే, ఉజ్జిల్లి గ్రామాల్లో సంక్షేమ పథకాల సర్వేను ట్రైనీకలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతు భరోసా, కొత్త రే్షన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లసర్వేలో అర్హులు ఎవరో, అనర్హులెవ్వరో పకడ్బం ధీగా గుర్తించాలని ఇన్‌చార్జి తాసీల్దార్ సురేశ్‌కుమార్‌కు సూచించారు. పథకాలు అర్హులకు అందేలా మాత్రమే చూడాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీశైలం, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏఈవో తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి బాధ్యతను పెంచుతుంది

● ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట టౌన్, జనవరి 18: పదోన్నతి ఉత్సాహంతోపాటు బాధ్యతను పెంచుతుందని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు. పేట పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో హెడ్ కానిస్టేబుళ్‌గా పనిచేస్తున్న గోపాల్ ఏఆర్ఎస్సైగా పదోన్నతి పొందాడు. మహబూబ్‌నగర్ జిల్లాలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఇసాక్, సురేశ్ ఏఆర్ఎ స్సైలుగా పదోన్నతి పొంది బదిలీపై పేటకు వచ్చారు. శనివారం ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని మర్యాద పూర్వకంగా కలువగా వారికి వన్‌స్టార్ ర్యాంకు తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరు గై సేవలు అందించాలని ఎస్పీ సూచించారు.

చదువుతోపాటు వ్యాయామం అవసరం

● డీఈవో గోవిందరాజు

రికార్డులను పరిశీలిస్తున్న డీఈవో గోవిందరాజు

మాగ నూరు, జనవరి 18 : విద్యార్థులు చదువుతో పాటు మాన సిక ఉల్లాసానికి వ్యాయామం చాలా అవసరమని డీఈవో గోవిందరాజు అన్నారు. శనివారం మండలంలోని వడ్వాట్ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం కరాటే విన్యాసాలను చేస్తున్న విద్యార్థులు అభినందించారు. శారీరక మానసిక ఉల్లాసానికి వ్యాయామం ఉపయోగపడ తాయన్నారు. పదోతరగతి విద్యార్థులు స్పెషల్ క్లాసులకు తప్పకుండా హాజరుకావాలన్నారు. విద్యార్థులు సందేహాలను ఉపాధ్యా యులను అడిగి తెలుసు కోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌వో యాదయ్యశెట్టి, హెచ్‌ఎం గురురాజారావు, ఇన్‌చార్జి ఎంఈవో అనిల్‌గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

● సీనియర్ సివిల్ జడ్జి విద్యానాయక్

నారాయణ పేట టౌన్, జనవరి 18: చిన్నారులు, వృద్ధులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సీనియర్ సివిల్ జడ్జి విద్యానాయక్ సూచించారు. శనివారం పట్టణంలోని చిల్డ్రన్ హోం, ఓల్డేజ్ హోంను సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులు, వృద్ధుల హాజరు పట్టికతోపాటు సిబ్బంది హాజరు రిజిస్టర్లు, దినసరి వస్తువుల నాణ్యత, తాగునీరు, సీసీ పుటేజీల పనితీరు, పరిసరాలు, భోజనం మెనూను పరి శీంచారు. ప్రతిరోజూ తాజా కూరగాయలు కొనుగోలు చేయాలని, అవసరమైన మందులను అందు బాటులో ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఇతర కరిక్యులర్ యాక్టివిటీస్ నేర్పించాలన్నారు. చిన్నారులు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం చిన్నారులకు, వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగా హన పెంచుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి విద్యానాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీవేద సరస్వతి జూనియర్ కళాశాలలో జిల్లా న్యాయసేవాసాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో జడ్జి పాల్గొని చట్టాలపై అవగా హన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో లీగల్ సెల్ ఎయిడ్ కౌన్సిల్ నాగేశ్వరి, సీనియర్ అడ్వకేట్ నందూనా మాజీ, ప్రిన్సిపాల్ శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓల్డేజ్ హోంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి విద్యానాయక్

పీయూను సందర్శించిన న్యాక్ మాక్ టీం

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 18: పాలమూరు యూనివర్సి టీ న్యాక్ బృందం ఈ నెల 23, 24 తేదీల్లో రానున్న నేపథ్యంలో శనివారం యూనివర్సిటీ క్యాంపస్‌తో పాటు పీజీ సెంటర్లలో న్యాక్ మాక్ టీం సభ్యులు నాలుగు బృందాలుగా ఏర్పడి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్, పీయా పీజీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రకిరణ్ తదితరులు పీజీ కళాశాలలోని అన్ని విభాగాల్లో ప్యాకల్టీ ప్రొఫైల్స్, పరిశోధన పత్రాలు, ల్యాబ్ సౌకర్యాలను క్షుణ్ణంగా పరి శీంచారు. పరీక్షల నిర్వ హణ, రిజల్ట్స్ విశ్లేషణ తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ వివరాలు సమగ్రంగా ఉండాలని సూచించారు. ఫార్మసీ కళాశాలలో ప్రొఫెసర్ వీరేశం, జేడీ భాస్కర్ పరి శీంచగా.. గద్వాల పీజీ సెంటర్‌ను ప్రొఫెసర్ నాగేశ్వర్, వైస్ ప్రిన్సిపాల్ డా.కృష్ణయ్య, కొల్లాపూర్, వనపర్తి పీజీ సెంటర్లలో ప్రొఫెసర్ శ్రీనివాసులు, జైపాల్‌రెడ్డి దస్త్రాలు పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం న్యాక్ మాక్ టీం, పీయా వీసీ శ్రీనివాస్ వివిధ విభాగాధిప తులు, ప్రిన్సిపాళ్లతో సమా వేశం నిర్వహించారు. కార్యక్రమాల్లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చెన్నప్ప, ఐక్యూ ఏసీ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, పీయా పీఆర్వో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీసీ, విభాగాధిపతులు, ప్రిన్సిపాళ్లతో సమావేశమైన న్యాక్ మాక్ టీం సభ్యులు

150 పడకల దవాఖానతో మెరుగైన వైద్యం

● ఈనెల 21న మక్తల్‌లో వైద్యారోగ్య శాఖ మంత్రితో భూమిపూజ

● మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్, జనవరి 18: మక్తల్ ప్రాంతంలో 150 పడకల దవాఖాన నిర్మాణం పూర్తయితే నియోజకవర్గంలోని అన్ని మండలాల ప్రజలకు సంపూర్ణమైన వైద్యం అందుతుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. శనివారం మక్తల్ ప్రభుత్వ దవాఖానలో ఏర్పాటు చేసిన సమా ఏంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మక్తల్ మున్సిపాలిటీకి సమీపంలో రూ.34కోట్లతో నిర్మించనున్న 150 పడకల దవాఖానను నిర్మించనున్నట్లు తెలిపారు. ఈనెల 21న చేపట్టనున్న భూమిపూజ కార్యక్రమానికి వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని ప్రజల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మక్తల్ పట్టణంలో అన్నిహంగులతో 150 పడకల దవాఖాన నిర్మాణం చేప ట్టాలనే సంకల్పంతో స్థలాన్ని సేకరించినట్లు పేర్కొన్నారు. పట్టణానికి సమీపంలోని ప్రభుత్వ సర్వే నెంబర్ 916, 917లో 10 ఎకరాల భూమిని కేటాయించినట్లు తెలిపారు. సమావేశంలో నారాయణపేట డాక్టర్ సౌభాగ్యలక్ష్మి, వైద్యారోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓటీఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

● సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి

భూత్పూర్, జనవరి 18: సింగిల్ విండో ద్వారా రైతులు తీసుకున్న రుణాలకు ప్రభుత్వం ఏకకాల రుణపరి ష్కారం(వన్ టైం సెటిల్‌మెంట్)అవకాశాన్ని ఇచ్చిందని.. ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ కదిరె అశో కెడ్డి తెలిపారు. రైతులు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా రుణ విముక్తి కావొచ్చని తెలిపారు. సహకార సంఘాల ద్వారా రుణం తీసుకుంటే వడ్డీ, వడ్డీకి వడ్డీ(అపరాధ వడ్డీ) వసూలు చేస్తారు. ఈ పథకం ద్వారా ఎలాంటి వడ్డీ లేకుండా తీసుకున్న అసలు చెల్లిస్తే సరిపో తుందని తెలిపారు. మండల వ్యాప్తంగా 60మంది రైతులు మొండి బకాయి రైతులు ఉన్నట్లు పేర్కొన్నారు. వీరంతా అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఈవో రత్నయ్య, సిబ్బంది వెంకటేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

హెచ్చరిక ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, నా క్లయింటు ఎమ్.శ్రీదేవి మరియు ఎమ్. యోగేందర్ రావు వారు మహబూబ్‌నగర్ జిల్లాలోని రాజాపూర్ గ్రామం మరియు మండలంలోని సర్వే నెం. 150లో ఎ.07.01 గుంటలు విస్తీర్ణపు వ్యవసాయ భూమికి అసలు యజమానులు, గౌరవనీయ తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం సమక్షంలో WP No. 33974 ఆఫ్ 2024 దాఖలు చేశారు మరియు అది తదుపరి న్యాయనిర్ణయం కొరకు అనుమతించబడినది.
నా క్లయింట్ల భూమి సరిహద్దులపై తప్పుడుగా క్లెయిం చేస్తూ పి.వినోద్ కుమార్ మూడవ పార్టీ లిటిగేషన్ కల్పించి సాధారణ ప్రజలతో అమ్మకం ఒప్పందం కుదుర్చుకుంటున్నారని నా క్లయింటుకు తెలియవచ్చింది. సదరు వ్యక్తి సదరు భూమిపై నా క్లయింట్ యొక్క శాంతియుత స్వాధీనత మరియు అనుభోగ హక్కులతో జోక్యం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు మరియు సదరు భూమిలోకి అక్రమంగా ప్రవేశించుటకు ప్రయత్నించారు. అందువల్ల నా క్లయింట్ల రాజాపూర్ పోలీస్ స్టేషన్‌లో సదరు వ్యక్తిపై మరియు వారి అనుచరులపై పోలీస్ కంప్లెంట్ దాఖలు చేశారు మరియు క్రిమినల్ ట్రెస్‌పాస్ నిమిత్తం BNS 2024 యొక్క సెక్షన్ 329 (3), 324 (4) క్రింద 16-11-2024 తేదీనాటి నెంబర్ 256/2024తో FIR నమోదు చేయబడినది.
అందువల్ల సదరు వ్యక్తితో సర్వే నెం.150లో భూమికి సంబంధించి ఏవిధమైన ఒప్పందం కుదుర్చుకోరాదని సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది. ఎవరేని వ్యక్తులు ఏవేని ఒప్పందాలు కుదుర్చుకున్నచో వారి స్వంత నష్టపూచీకత్తుపై మరియు పర్యవసానాలపై అలా చేసినవారవుతారు.
తేది: 17-01-2024
సం/- శివ శంకర్ తివారి, అడ్వకేట్
మను లీగల్ సొల్యూషన్స్,
1-30-741, గ్రౌండ్ ఫ్లోర్, శారద సదన్,
శివనగర్ కాలనీ, కానాజిగూడ, తిరుమలగిరి పోస్ట్,
సికింద్రాబాద్-500015, సెం.9030051007

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

కాటవరంలో పరామర్శిస్తున్న రాజశేఖర్‌రెడ్డి

మూసా పేట(అడ్డాకుల), జనవరి 18: అడ్డాకుల మండలంలోని కాటవరం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు హరిజన్ బుచ్చన్న తల్లి దాసమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీ టీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబ సభ్యుల ఇంటికెళ్లి పరామర్శించి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా కాటవరం తండాకు చెందిన శంకర్ నాయక్(42) లేబర్ పనికి బెంగూ ళూరు వెళ్లాడు. అక్కడే కెనాల్ పనిచేస్తుండగా.. రెండురో జుల కిందట మట్టి దిబ్బలు కూలీ అక్కడికక్కడే మృతి చెందాడు. శనివారం కాటవరం తండాకు చేరు కొని నివా ళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడికి ముగ్గురు ఆడ పిల్లలు ఉండడంతో అండగా ఉంటామని వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి రాజునాయక్, మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజా గౌరీ, బీఆర్ఎస్ నాయకులు శ్రీశైలం, కొండన్న, సందీప్, శ్రీను వాసులు, భీముడు, శత్రునాయక్, పాండు, జర్పుల శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

పాముకాటుకు విద్యార్థిని మృతి

నవా పేట, జనవరి 18: మండలంలోని కొల్లూరుకు చెందిన శ్రీజ(17) అనే విద్యార్థిని పాముకాటుకు గురై మృతిచెందినట్లు ఏఎస్సై జనార్దన్ తెలిపారు. ఏఎస్సై కథనం మేరకు.. కొల్లూరుకు చెందిన శ్రీజ షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతూ..అక్కడే ఉంటున్నది. సంక్రాంతి సెలవులకు సొంతూరుకు వచ్చింది. ఈనెల 17న ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాటుకాటు వేయగా.. జిల్లా దవా ఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం తెల్లవారు జామున మృతిచెందింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

బాలానగర్ (రాజా పూల్), జనవరి 18: రాజా పూల్ మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై రవి తెలిపారు. రాజా పూల్‌కు చెందిన ఎరుకల పెద్ద ఆంజ నేయులు రేషన్ లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు ఖరీదు చేసిన 7క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఆటోలో షాద్‌నగర్ సమీపంలోని కోళ్ల పరిశ్రమలకు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. శనివారం కాటవరం తండాకు చేరు కొని నివా ళులర్పించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడికి ముగ్గురు ఆడ పిల్లలు ఉండడంతో అండగా ఉంటామని వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ భాగ్యలక్ష్మి రాజునాయక్, మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజా గౌరీ, బీఆర్ఎస్ నాయకులు శ్రీశైలం, కొండన్న, సందీప్, శ్రీను వాసులు, భీముడు, శత్రునాయక్, పాండు, జర్పుల శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

విద్యార్థుల హాల్ టికెట్‌ను పరిశీలిస్తున్న అధికారులు

నారాయణ పేటురూరల్, జనవరి 18: జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరానికిగానూ 6వ తరగతిలో ప్రవేశాల కోసం శనివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసినట్లు డీఈవో గోవిందరాజులు తెలిపారు. పేట జిల్లా కేంద్రంలో గురుకుల, లిటిల్‌స్టార్, ప్రభుత్వ బాలికల పాఠశాలలో కేంద్రాలను ఏర్పాటు చేయగా.. అందులో 696మంది విద్యార్థులకుగానూ 578 మంది హాజ రైనట్లు పేర్కొన్నారు. 118 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. లిటిల్‌స్టార్ పరీక్ష కేంద్రాన్ని డీఈవో గోవింద రాజులు పరిశీలించారు.

వేరుశనగ @ రూ.5,961

నారాయణపేట టౌన్, జనవరి 18: పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం 800 క్వింటాళ్ల వేరుశనగ విక్ర యానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ. 5,961, కనిష్ఠంగా రూ. 3,469 ధర పలికాయి. అదేవిధంగా 185 క్వింటాళ్ల తెల్లకందులు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ. 8,259, కనిష్ఠంగా రూ. 7,189 ధర పలికాయి. 948 క్వింటాళ్ల ఎర్రకందులు విక్రయానికి రాగా క్వింటాకు గరిష్ఠంగా రూ.8,108, కనిష్ఠంగా రూ. 6,600 ధర పలికాయి. 36 క్వింటాళ్ల సోనా రకం వడ్లు విక్రయానికి రాగా క్వింటాకు రూ.2,479 ధర పలికినట్లు యార్డు సూపర్‌వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో ఇద్దరు అధ్యాపకులకు డాక్టరేట్

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, జనవరి 18: జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో ఇద్దరు అధ్యాపకులకు డాక్టరేట్ వరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శనివారం పీహెచ్‌డీ సాధించిన అధ్యాపకులను అభినందించారు. వృక్షశాస్త్ర విభాగ అధ్యాపకురాలిగా పనిచేస్తున్న కే.శ్వేతారాణి యూపీలోని గ్లోకల్ యూనివర్సిటీలో గైడ్ టీచర్ ప్రొఫెసర్ కోమల్ లతనా గ్పాల్ ఆధ్వర్యంలో ‘దక్షిణ భారతదేశ కుకుర్బిటేసీ కుటుంబం మొక్కల శరీర ధర్మ, అను నిర్మాణ అధ్యయనం’ అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ వరించింది. భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా పనిచేస్తున్న కేశవర్ధన్ గౌడ్‌ఉత్తరప్రదేశ్ గ్లోకల్ యూనివర్సిటీ శారన్‌పూర్‌లో గైడ్ టీచర్ డా.ప్రియాంక బస్సల్ పర్యవేక్షణలో ‘క్లాసికల్ అండ్ క్వాంటం ఆస్పెక్ట్స్ ఆఫ్ హారిజన్ ఫిజిక్స్’ అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ వరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపాల్‌తో